శుభమస్తు - అవిఘ్నమస్తు

# కొబ్బరిగోల



మిత్రమా! చిత్రము శుక్రవారమునాటి సూర్యాస్తమయమునకు పేరూరునకు ప్రక్కపురముజేరి బాటను పోవుచుండ గచ్చుచేసిన గేహవేదికలపై కొందరుపురుషులు క్రాఫింగులు సవరించుకొనుచు, కిళ్ళీలు నములుచు, కరీంబీడీలను కాల్చుచుండ, గని పట్టీపై ప్రేమయు, బీడీపై ప్రీతియు గలవాడనగుటచే బుద్ధిచెదర వారివద్దకుజన యిచ్చకంబులిట్లు ముచ్చటించసాగితి.

"సేటుగారూ! చెల్లుబాకీలు చాలావున్నవి. సొమ్ము చాలనష్టమౌతోస్తుంది. ఉండీ మార్చకపోతే యీముండా కొడుకులు మూలుగుకుంటారు"

"ఉండీఎక్కడనున్నది. గుంటువారికిచ్చివేశినాను. దెబ్బలాటకు సుబ్బయ్యా, సర్దిచెప్పాటకు సూరయ్యా యిద్దరూవున్నారుకదా. కేకలుపెట్టేవానికి కాఫీసిల్లుపోయుండి మోటనుండాకొడుక్కు సేటుగారు వెళ్ళారని చెప్పండి. మార్చుకువస్తారంటే మాటలాడరు" అనుచుండ తిరిగి,

ఖంగు, ఘళ్ళు, మనుచవ్వాళ్ళు చెవులు బ్రద్దలయ్యేలాగు వినుపించ సేటుగారు చల్లగాజారుచుండిరి. ఇంతలో ఎడ్ల బళ్ళు, గుర్రపుగాడీలు, చక్కని సైకిళ్ళు ఒక్కసారి టిక్కెట్టుమించిపోవు ట్రయినుకువచ్చినట్లురాగా సిల్కుపాగాల వారు, జల్తారుకండవాలవారు, స్వదేశీవుత్తరీయములవారు చల్లచల్లగా బళ్ళుదిగి సిగరెట్టులు, చుట్టలు, చుట్టుగుడిశలో మూర్ఖునికోడిపిల్లదూరినప్పుడు బయలుదేరు ధూమ్రము లాగు ఒక్కసారిముట్టించి వూదివేసి క్రుకర్రులు టక్కుటిక్కులతో ఒక్కరొక్కరే గచ్చుచీడీలెక్కి గదిలోకూర్చుని "ఏమండోయి మాచెల్లుబాకీ" అనేసరికి ఎవరువారు యీదరాడ వేదయ్యా! ఎప్పుడోవచ్చావు గాలివానకు కనబడలేదనుకున్నారే కూర్చో "వెళ్ళిపోతాను చెల్లుబాకీ చూస్తుగూ" "చెల్లుబాకీవా యిల్లు తాకట్లువేయరాదూ" "యీలాటివర్తకంచేస్తే యిల్లూతాకట్టువేయాలి యిల్లాలిసితాకట్టువెయ్యాలి" "ఏమిచేస్తావు యిచ్చేటప్పుడుండే నిజాయితీ యింటికివెడితేకనుపించదు కొట్టుబలిపించానండీ కాయకాదండీ గటగటావండీ గండేరావండీ కటకంచీలండీ అన్నకబుర్లు అడుగంటినవి సంచీకిరెండువందలుసరిపడలేద

ట మాటలు నూటయభయిలు మూటకట్టుకున్నవి వె య్యింటికి యాభయిలు. పట్టుబడికి వెడితే బండారము బయలుపడినది» «అలాగాండీ పట్టుబడివాళ్ళనుపంపిస్తారు వారికి బహుమతీలు భోజనాలు గౌరవాలుంటే గచ్చకాయలు గండేరాలవుతవి వాటికిపోటీవస్తే నేటంతానీటగలుస్తుంది మీకుధరతగ్గుతే తగాయిదావే హెచ్చుతే యిచ్చకాలే. బంగారంగంగ పెంటబెల్లం మాటలతోటిపని లేదు మీరు వచ్చిచూచి బాగుంటే నాకాయ పట్టుకోండి లేకుంటే రాకపోకఖర్చులు నామీదకట్టండి. బోడకాయ బొడ్డుసున్న పిలకతప్ప పీచు లేదు. వెయ్యింటికి యాభయియిస్తే ఏమయినవి. ఎన్నిస్తేఏమయినవి. జుట్టు మీచేతిలోనేవున్నది. సంతకంచేస్తేనేగాని సొమ్ములేదు సరుకుచేరితేనేగాని సొమ్ములేదు. చేతులునలువుకుంటూ చుట్టూతిరుగుతేనేగాని సొమ్ములేదు చేతిలోలేకపోయినా చురుకులేకపోయినా సరుకుమంచిదికాదని, సంచులునిండలేదని స్వస్తిప్రారంభిస్తారు. నలుభయిలు బేరముపుచ్చుకుని నాడిలాగుతే ముఖయిలుపట్టటం మాటకిగుడ్డలుకట్టటం నాటువాళ్లవద్ద నీతిలేకపోబట్టేన్నీ, జుట్టుమీచేతిలో చిక్కబట్టి

స్ని" అనుచుండ మరియొకరు "మాచెల్లుబాకీవుండోయి" అనేసరికి "పైవారం" "పైవారుకాబట్టేనండీ మాకువద్దు లేదుపాయులేదు. పై పాయిస్తే పదిసంతకాలు చేయించు కుంటారు. పదిహేనురోజులయింది పట్టుకున్నారు. పడవ లోవేసుకున్నారు పైకివెళ్ళిపోయింద పయికంఅడుగుతే పై వారమంటారు వారమునాకుహూండిమారలేదు యీ వారం పైవారం పైవారం. పేరన్నగారు వెళ్ళారు పట్టు కురాగానేవంపిస్తాం వదంటారు బాగానేవుంది పదిచేతుల తోబువ్వతినవచ్చును గట్టిగాఅడగడానికిజట్టులేదు. సేటు గారు చెదిరిపోతారు చిత్తాలకు చలనం కలుగుతుంది గు మాస్తాలుగుసగుస పట్టుబడివాళ్ళువసపన మూసనికిచకిచ అనుచుండ సూరయ్య:—వీరన్నా యీవారం బేరంఏమిటి వీ:— యిచ్చిందానికి యీలాగంటున్నారుకదా. యింకా యెందుకు బాబూ యిదివరకుతరువాయిపట్టుకోరాఏమిటి. సూ:—తరువాయితరువాయే. వీ:—ధరతగ్గిపోయిందనా. సూ:—కాదామరి. వి:—మాటకుయిన్ని మాటలా సూ:— మాదిగవాంచమునకు కాళ్ళగట్టు తలావుదిక్కూవున్నదా. అన యింకొకరు "సూరన్నగారు నిజంచెప్పినారు నాటు

వాళ్ళను నీతిలేనిమాటనిజమే. సూ:— కానేమి ఖాయిదా
వర్తకులకు కట్టులేదు కోస్తావర్తకులకుగట్టు లేదు. అను
చుండ చేతిలో కర్రి స్లిప్పరుజోడుతో సింగురుసింగురుమని
రొక్కరువచ్చుచుండగ "సేటుగారూ దయచేయండి" "చిత్త
ము" అనికూర్చుని నాటువర్తకులు నలిగిపోతూవున్నారు
నలుగురముూకట్టుగా కావలసినసరుకు కొనుక్కుంటే నిల
పెట్టడం అవుతుంది అనేసరికి ప్రక్కనుఒకచక్కని పురుషు
డు ఆరువేలనియోగియైయుండవచ్చును. ఆకారము అంబు
వులోముంచిన అగ్గి మొక్క జొన్నపొత్తిపీచులాగు మీ
సాలు సవరించుకుంటూ మాది బొంబాయివర్తకం ఎక్కి
తే గుర్రింబండి ఎత్తితేముష్టి చెంబు. యింతేగాని యింకో
క్కటివనికిరాదు. నాటువర్తకులు నీటగిలవనీయండి. కో
స్తావర్తకులు గంగనీయండి. ఖాయిదామేఫాయిదా
హైఅన్నాడు. అనుచుండ మరిఒకరు నీకేమి సిజీతమునీ
చేతిలోపడితేచాలు నాటువాళ్ళునలిగిపోతేనేమి; సేటు
గారు చతికిలపడితేనేమి నుగ్గునిమాటదక్కించావుగదా.
మరియూ మాన్యమా మీసాలుమాత్రం నుూరిడేసున్నవి
ముష్టికాక ఏమున్నది. పామ్మంటే పొగచుట్టకు, పట్టికి

పైసా లేదు. ముష్టికి మాట్లాడడం చేతకాదు. నీళ్ళకావి డైతే నడువుతావు. కళ్ళు మూసుకు పోతూవున్నవి. రాత్రి నిద్దర లేదు లేవండి వీధులోకి వెడదాము. అనేసరికి పేట వాయరాందే అని యొకరున్నా, రాకేమి పేటకు పెద్ద అసిష్టు సేఠుగారు అరుగో అనుచుండ యింకొకరు "అసలు పేరువమైనదోయి" "అగ్గిపెట్టనియ్యా" "అన్నగారూరండి" ఔను తమ్ముడూ అన్నదమ్ములకువచ్చిన అవస్త కాబోలు పరిహాసమనునది తెలియక బాతాఖానీ కేకలు వేయుచూ పెద్దప్రకట్టనకి హద్దుమీరిన బుద్ధిమంతులమని పై వాళ్ళం తామన్ని చూచి పకపకానవ్వుచున్నారు" "క్షత్రియవద్ద తోయి కృత్రిమం లేకపోతేసరి" "అయితే ధ్వేవయ్యా! మీావూరు దొంగ గంగయ్య హోలీనరుకు బేరముయిచ్చి అడ్వాన్సుపట్టుకు వెళ్ళాడు ఆరువారాలైనది అక్కడకువస్తే అగపడదు అసలువున్నాడా లేదా" "నావూరేనాండి" "అవును" "అయితే అయింది బాబు మావూళ్ళో లేదుకాని పేరుకుతగినట్టు బాతాఖానీపన్నినాను. రంగరంగా యింటి పేరు దొంగ యిచ్చింది గంగ రంగుపింగుచూచి భంగప డావుబాబూ అయినోళికాకులోను. కానోడికి కంచంలో

సు ఖాయదా వర్తకం లక్షణం కాబోలు. పోలీసరుకు ద్ధ
రూపాయితక్కువంటే ఆనపడి అడ్వాన్సు యిచ్చినారు. అస
లుకేమోసం అర్ధరం తావృధ్ధైంది. అయినవాళ్ళమరియా
దలు అడుగంటినవి అంతా వర్తకమే అదేం బాగుపడుతుం
ది అయిదడుగుల గుడిశ ఆరుజానల అరవ అరవై కాయలు
కొట్టటం అరబండి బేరం ఆడదీమగవాను చేసుకోవడం చీక
టుండగానే చిప్పంతోడు చద్దిగుడిచి చిక్కాలుబుజాన వేసు
కుని చిల్లరకాయకొనుక్కుని సాయంత్రానికి రావడం సరుకు
మూచుకోవడం చాకలిదానియింటికి వెళ్ళడం చేతిలో రెం
డుడబ్బులు పెట్టడం చొక్కా సిల్కుకండువా తెచ్చుకోవడ
ము జుట్టుదులవడం జునపాలుసవరించడం చొక్కా తిరగేసి
తొడగడం చుట్టకుదురుపాగా చుట్టడం చాపాటికర్రి చివు
కుచెప్పులజోడు వొల్లుగారుతూవున్న చుట్టపీక చేతిలోవు
చ్చుకోవడం సంతకురావడం సేటుగారికన్న ఎక్కువగా
చీడివిలాదకూర్చోవడం 'సోమన్నగారూ సొమ్ముయివ్వారాం
డి' 'యిదివరకిచ్చినదానికేమి చెప్పినావు' 'అదీయిదీఆదివా
రమునాటికి అవుతుందండి' 'యీవేళ బేరమెంత' "అరబం
డండీ" 'ఎట్లాయిస్తావు' 'ధరవలాగువుంటే అలాగేనండీ'

'నేసిస్త్రావా' 'రాసుకోండి' 'రాయవోయిరామన్న' 'రా
మన్న గారు రాసి రొఖంయిస్తారు' 'సంతకం చెయ్యవోయి
రామన్న' 'రామన్నగారి రొఖం యిస్తారు' 'సంతకం చె
య్యవ్రోయి' 'చదవుకోలేదండి' 'వేలుముద్రి వేయవో
యి' 'వేలుకాలిందండి' సో:—మోతుబరు ముద్రియెంను
కు పట్టుకువెళ్ళమనండి అనేసరికి సొమ్ము చేతిలోబుచ్చుకుని
అమ్మవారిగుడివద్దకు వెళ్ళి కునికిపాట్లుడీపంతో కిరసనాయి
లుపెట్టివేసుకుని కూర్చున్న కోమటి పోలిశెట్టినిచూచి
'పోలిశెట్టిగారూ పెసరట్లువున్నవా' 'హెంహెంహే! పో
పిచ్చివాడా పొద్దున్నే పెసరట్టు పొద్దుగుంకాక మినపరొట్టె
'రొట్టెవున్నదాండి' 'ఆ వడ్డేసిపచ్చడీ వర్రిగాగాలిన రొట్టె
వర్రిసిన కొర్రిపిట్టు పొగిచిన శనగలు పురివారంఅటుకు
లు వచ్చిమిరపకాయపకోడీలు యెచ్చెచ్చని కాఫీ వంకావలి
స్తే అయ్యెవున్నాయి' చిన్నప్పటినుంచి కొర్రిపిట్టుతిన్నాను
గాని పురివారంఅటుకులు పొగిచినశనగలు డబ్బువియి
య్యండి' 'రెండుడబ్బువా, యియ్యవయ్యా' 'యివిగో'
'యిదేంటండీ యిందులో మనిషిపొట్టులాగు మకమకలా
డుతూ మెత్తగావున్నది. తామరదుమ్ముకాదుగదా' 'ఓ

వం తెలిచ్చాయి పులిగంజరాగేవ్రాశికి పూర్వీవారం అటుకు
లు. వాంపాట్లు' 'పోసికప్పు పీయివ్వండి' 'పాలకావే
జేస, సిగ్గొకాపి వాళ్లు పెళ్ళాలు పదికావాలి' 'నాలుపెట్టు
లదేయివ్వాండి' 'షది గోం' 'బాగు దశాంశం, ఫుల్లు వాస
నేస్తూ నల్లగా బెల్లపుకొల్లగొడుంది' 'పోటుబుల్లోడి కల్లు
వాసనవా, పుకాళు నయము. వంచదార లేక బెల్లం వేసి
నాను. నల్లగా వున్నది డికాషను' 'ఆ మర్చిపోయినాను
తాటబెల్లపు యొక్క బాగా' 'థాంక్సు. డబ్బులియ్యి.
దయచెయ్యి అగుబూదకూడో అప్పులే నాశనానికి గుడ్డ
సవరించుకుని దొడ్డారం రేపునాటి దాడాయిస్తాను. వాను
మోతుబరుగాని మూకొంట్లు మిగులసికొంటారు. ఆడవాస్తు
అసలే లేదు చిల్లు బాకీ మిగులుతే మర్నివారం అంటారు.
పైకి బలగారం లోపల లోగారం అన్నట్లు పాగా చుట్టుకుని
బంగి తిరిగిస్తుంటూ బాడాయి బుర్రు చెప్పి శాతాఖాసీలు
ను నమ్ముతారుగాని, న్యాయమైన వారినీ, నిమ్మళమైన
వారిని నమ్మతారా! రాజుగారూ వారూ వచ్చారు లేవండి
గుంపులాళ్లు కూడుపోయ్యాల్లాగు, నువ్వుపేలు మంటల్లాగు,
దివిటీలు దీపాలు వెలిగించుకు వెచ్చపెట్టుకుంటూ కూర్చు

న్నారు. వాళ్లు బిడతలదరువులాగు చూస్తూవున్నారు. అప్పుడంత 'పార్టీలకు ఆరురూపాయలు' అని ఒకరున్నా, 'ఆకన్నార' ఒకరున్నా, 'హోలుకు తొమ్మిదిరూపాయలు' అని ఒకరున్నా, 'నలభైలు నాలుగు' అని ఒకరున్నా, 'యూరోపియులు అయిదున్నార' అని ఒకరున్నా, 'నిండా పీచున్న నామొలకాయ నాలుగున్నార' అని ఒకరున్నా, కోర్టులవద్ద పార్టీలను కేకలు వేసినట్లు, కొంపలంటుకున్న గోలలాగు కోటిపల్లిస్థంగాపవలాగు, గోదావరిలో పడవ మునగబోవుగాని బిడెలాగు దొంగలుదూరిన కొంపలాగు అమ్మవారిజాతర వడిలాగు అరుస్తూవుండ. కోర్టువద్దకూర్చున్న పార్టీలలాగు, ట్రెయిను ఎక్కుటకు పోయిన ప్రయాణికులలాగు, గోతికాడనక్కల్లాగు కూర్చొని గుసగుసలాడుకుంటూవున్న గుంపులుజనం అందరూ ఒక్కసారి ఆడావిడిగా లేచి పరుగులుదిగేవారు, అడ్డదిడ్డాలుగానడిచేవారు, అదేమిటండోయి చూస్తూవున్నారనేవారు, అయిందిబాబూ అయింది అనేవారు, రాత్రిధర కేవ్రనాటించనేవారు, అక్కడున్న అనుగంటించోయి అనేవారు, అక్కడపరమైతే అడిగితే ఆలోచిద్దామునాన్ననేవారు, అక్కడున్న యిక్క

డబ్బోవ్వను ఉందనుకుంటే అసలుకే మోసంవచ్చిందను
నేవారు, నాడిలాగి నీనుకాటి చేతులు చల్లబడిందనేవారు,
కొబ్బరికాయన రకం కొంపలుముంచుతుందనేవారు, రా
త్రినేనుయిస్తానంటే నీవున్నవాన్నివు చెడగొట్టినన్ను దిబ్బ
చేశావు అనేవారు, యింటికి వెడితే ప్రొద్దుటికి యూపిటీగలు
పట్టుకున్నట్టుపట్టుకుంటారు. కాటికి తెచ్చినపీనుగను కాల్చి
కానో డబ్బో పట్టుకుపోతేనే గాని కడతేరదనేవారు, పేట
ధర పెరిగిందిగదాయని ప్రొద్దుటే పదిలచ్చలు కొన్నాను.
యిక్కడచక్కగా సాత్రాళించిందనేవారు. నిదానించకుం
డా నోటురాసి నాలుగులక్షలు నాణెం లేకుండా కొన్నాను.
నిమ్మళంగొట్టమ్మనుందనేవారు. పిచికోరు, గోచీలేనివాడు
కొబ్బరికాయవర్తకం చెయ్యాలిగాని, కలిగివున్నవాడు
గౌరవమైనవాడు చెయ్యకూడదనేవారున్నూ, నాకేమో
యి పుట్టుకున్న బేరమునకు బజారూనా లేదు. తెచ్చుకున్న
వాటికి డిగితే తవ్వబోగ్గిందిదక్కెపెడతాననేవాడు, పావు
తక్కువను బుర్రసేపద్ధతిని కొన్నాను. పరవాలేదు.
పడేసిఅట్టేపెడితే పిల్లే పిల్లుతుంది. మాలుగు తేముగుతుం
ది. ముందుమాటలలో చిద్దాము మాతాత మూడుమా

ట్లుదీపం పెట్టి ముప్పైవుట్లభూమి సంపాదించినాడు. మా తండ్రి ఓకలునుంచి మేకలుకట్టినాడు. నేను పెద్దంఆచారం. పోగొట్టుతే పెద్దంటా పి[illegible] [illegible] లెంగపెట్టుకు పెద్ద పెద్ద రాగాలు పెట్టుతూవుంటే నవికినవ్వానా. అదిగాక మాకులానికి కళంకంకావా. ఆ వాలత తప్పించకూడదు. అనేవారున్నా. మా బేరాలుకు బెంగలేను. ధరతగ్గింది దిబ్బ ఋపోతూవున్నాము. మీరు చెట్టుకాచిన వారు పట్టుపనితేవిలులేను అనిబ్రతిమాలుతూ బుర్రుక్రింద, పగుళ్ళక్రింద, డాగుక్రింద, తట్టుక్రింద తీసివేసిచెల్లుబాకీచేసేటప్పుడు చేరికచేసుకు సొమ్ముమానిపించుకుని చల్లగా తేలవచ్చునని నేవారును, మునుపటి కోస్తాఫగలు మాసిపోయినవి. వెనుకటికమీాపనువర్తకులు వెళ్ళిపోయినారు. పూర్వపునాటివర్తకులు సీకలిసినారు. ఎండలెక్కువై కాలముగతించి పిన్నట కురిసినవష్టమునకు బయలుదేరిన యీనుమ్ముగాగు పురివర్తకులున్నా, కుక్కగోడుగులులాగు కమీ వనుక్కొనున్నా బయలుదేరి కర్రాగ్రోక్క- కంపువ తీస్తా గట్టుపోగొట్టడం చేత గారవ్వైనకంపలు గంగవాలవుతూయున్నపని అనేవారున్ను అయివ్రం

డ మధ్యనుంచి ఒక మహానీయుడు మోటారు బూరాలాగు [illegible] చేలవ్వారు బాదు కు [illegible] పెద్దగొంతుకతో "ఎక్కడో యి [illegible]" అనేటప్పటికి "యిక్కడవున్నా నండోయి." [illegible] కేక రాగా "యిక్కడంటే ఎక్కడ" [illegible] అనగ "మా [illegible] కూటిగారింటి" అన "మీరాది వైనా నిలబడివుండా [illegible] ండా" "ఎవరారు ఎంక న్నగారా, ఏన్నేళ్ళు [illegible] ఉన్నతనం పోయింది కాదం డీ" "చిన్నతనం పోకేమి [illegible] దొబ్బుకుంటూ వున్నాను. పెద్దపుస్తకులు [illegible] నేపిల్ల పలుకు [illegible] కి దొడాయించాను" "పూరిక్కోవయ్యా" "పూరుకుంటే మారెక్కటుంటి మూగా [illegible]" "పోనిస్తురూ [illegible] బేంటి బాబూ" "బేరమా [illegible] లుపు, ఎరుపు, పచ్చవాని" "ఏక పళ్ళాకోళ్ళమే" "వెళ్ళాకోళ్ళ [illegible] ంది తెలుపంటే తెల్లమి క్క, ఎరుపంటె అరపకావే ఎరుపెక్కవమిక్క, పచ్చవంటే నెక్కితే [illegible] ఎసే చమురుసాగు" "ఎంతుకుళ్లా సమీలయ్యా" "ఊ ఔను. [illegible] గాగు ప దు కుళ్లే. పట్టుకునెక్కితే పచ్చగాబొట్లుపడుచూ అగ్గిలేకుం

డా దగ్గరనుంచి 'కాక వేయిస్తారా' 'కాకవేయకుండా
నే కారుతూవుంటేనే' 'కాదయ్యా తెలుపువారి' 'తెలు
పా నలుపుతే నలుపు కలిగినవా' 'నిన్నైనా వున్నదా లేదా
'అప్పుడే తెమ్మని వచ్చినాను. హరించిపోయింది' 'పోకిరీ
తనంపోయిందికాదండీ జేరమువుందా పరాశిమా' ధర
తేలితే నరుగుచక్రిముయిస్తాను 'మంచిదైతే ముప్పై
రూపాయలు ఇస్తేయిన్నాండి. ఎత్తేఎల్లండి' 'నేను వెడితే
సొప్పనూతిరింపుంటారా. నల్లమూచ్చిరూకలయలు నలపప్పా,
నాణ్యం పాలుకురగ్గాలుయిస్తాను. సంచుకుళ్ళు కావలస్తే
పట్టుకో' 'సరే సొమ్ము సంతకోయిస్తాను నయుకు కేసంచూ
తు కేపు పంపిస్తాడు' అనుమండ అనతలఎవరో రాసి రెం
డురూపాయలు 'నికేకనేయు' రొఖంయిస్తే రెండుబళ్ళు
రాసుకోండి అనియింకొకరుచు, 'అలాగే యిస్తామనే సరికి
మాదిబండి మూడరబండి నాదిరాయండంటే మాదిరా
యండని అంతా వివాదపడుచుండగా ఆయన "వివాదపడకం
డి. వీరిది రాయోగుండో మాకు తెలియదు. మేమొకొ
నము. ఒక్క రూపాయిచొరం రొఖం లేని పద్దైతే తేరాస్తాను.
యిస్తేయిచ్చుండి. అనగానే మాదిమూడుబళ్ళు. మాదివ

మ్రొడిబస్తాలు. అంటూ అంకవసూమీదపడగా. అక్కగారివద్ది
వెళ్ళుచుండ యింకొక్కడు రెక్కదొరకపుచ్చుకుని, నా
ముఖుకాయ చేస్తానాకాని లాంటి అక్కగారి చేతులు
పైనా "నిన్నే వాగాలనే నిలవపన్నని" యాంపైతే లా
గుకొంటగారు" పీచుపీకి, బొద్దుకొట్టి, చట్టి, పడనలకేపుకు
వప్పగిస్తే పదిరూపాయలకు కొంటగాను. అనివారుపునా,
"నర్సిన్నా సిదుకాయుప్పు వాపసులో" 'మీారుపానుయిస్తే
పప్పుకేసంటి" .'పట్టికట్టినది పులుసులో 'వస్తదానసులో' 'ఎవ
కటిబేరమాయిమ్లిపోతే, కట్టుకట్టినది పులుసులోనే' 'నేను
కటబేరమేద' అనిపైలు చేసున్నారని నాదేలాగిందని
గోడదాటి గొడపడ్డాడుకాదూ" 'అలాగైతే కట్టివంక
పోయ్యేకీర్పాలి' 'కాదండి నట్టేటిలో నవముగాలి.
సరే కోర్టు ద్దగ్గరాపి చెట్లుబావిగానేవున్నవి' 'అవునండి పార్టీ
లువాక ప్లీడర్లు వాలవసిస్తున్నారు' అనుచుండ యింకొకరు.
ఎందుకయ్యా కేకలు కళ్ళు మూసుకుపోతూవున్నవి. కాళ్లు
ల గుతూవున్నవి. కూడూ లేదు కునుకు లేక. బేరం లేదు
సారంలేదు సాము లేదు. దొమ్మలాట మాత్రం వచ్చింది.
వెడదాం లేవండి అనిపోవుచు యింటికి వెళితే కంటపడని

వ్యాను కొట్టుదగ్గరను వేసితే కాకులాగు వచ్చు కూటగారు తో
టిగో వరుండి తప్పించుకోవచ్చును అనుకొన్నారో కొన్నారే
మెలిమునుంగుల వేసునది నెం గాజాల క్కొ ... దా
రాయిని గ్రహించి కొంచెము సేపు పడుచు పిల్లవాండ్లకు
యుల్లుచేతిరి.



మూల సుబ్రహ్మణ్యముగారిచే రచింపబడిన

# కేశవ నామావళి గీతంబులు

ఇందు పవిత్ర నామాత్మ స్తోత్రము తెలుపతిలోను న్యాయ, నామోచ్చారణ చరిత్ర గానములోని ఘనము, స్వరములతోడను, హార్మోనియము వాయించుటే గాక, గానముగా వాయించి ఆనందించుటకు అనుభావ్యైర్యము కలుగుటకున్ను, భక్తులకు జనులకు వ్యాసగా భక్తియుక్తి నిచ్చుటకును, భక్తి బాలకోపయోగించుటకు కేశవ నామకీర్తనంబులను, మంగళహారతులను, అద్వైతతత్త్వ గీతములతో కనరసవద్గీతంబులుగా నిండియుండును గ్రంథము.

మూల్యం. వెల 0—5—0 లు

శ్రీ సూర్యనారాయణ ముద్రాక్షరశాల, అమలాపురము.

14443